COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం : విజయవాడ,

తేది : 12 ఆగష్టు, 2020.

## కార్మిక సంక్షేమాన్ని విస్మరించిన నూతన పారిశ్రామిక విధానం

## కార్మిక సంఘాలతో చర్చించిన తర్వాతే తుది రూపం ఇవ్వాలి

## భూ కేటాయింపులు, ఉపాధి కల్పనపై శ్వేతపత్రం ప్రకటించాలి

## సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు వైయస్సార్ ఏపీ వన్ పేరుతో నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది. గత ప్రభుత్వ విధానాల కొనసాగింపుగానే అది ఉంది. ప్రజా సంక్షేమం గురించి మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఎలాంటి ప్రత్యామ్నాయాన్నీ అందించలేకపోయింది. నూతన విధానం కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. పారిశ్రామికాభివృద్ధిలో భూమి, శ్రమ, పెట్టుబడి కీలకప్రాత పోషిస్తాయి. కాని ఈ విధానం పెట్టుబడికి మాత్రమే ప్రోత్సాహకాలను ప్రకటించింది. పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన రైతుల్ని, శ్రమ చేసి సంపద సృష్టిస్తున్న కార్మికుల్ని పట్టించుకోలేదు. నూతన పారిశ్రామిక విధానం వర్కర్ ఫ్రెండ్లీగా (కార్మిక అనుకూల) ఉండాలి.

రాష్ట్ర విభజన జరిగిన గత ఆరేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో దాదాపు 22లక్షల ఎకరాలను రైతుల నుండి బలవంతంగా సేకరించింది. కాని ఇప్పటివరకు లక్షన్నర మందికి మాత్రమే ఉపాధి కల్పించినట్లు ప్రభుత్వ నివేదికలు పేర్కొంటున్నాయి. కంపెనీలకు కేటాయించిన భూముల్లో రెండు శాతం కూడా ఇప్పటివరకు ప్రారంభించనే లేదు. బడా కార్పోరేట్ కంపెనీలు వాటిని బ్యాంకుల్లో పెట్టి పెద్ద ఎత్తున రుణాలు తీసుకుంటున్నారు తప్ప పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించడం లేదు. చాలా మంది బ్యాంకు రుణాలకు కూడా ఎగనామం పెడుతున్నారు. పైగా ప్రభుత్వాల నుండి పన్ను, వడ్డీ, విద్యుత్, నీటి సౌకర్యాలను రాయితీలపై పొందుతున్నారు. ఈ కంపెనీలకు రాష్ట్రాభివృద్ధి పట్ల ఎలాంటి జవాబుదారీ తనం లేదు. అయినా నూతన విధానంలో మరల వారికే పెద్దపీట వేసింది. పెట్టుబడి, ఉపాధి కల్పనపై ప్రభుత్వ అంచనాలకు ఆచరణకు సంబంధమే లేదు. ఈ విషయంలో గత తెలుగుదేశం విధానాలతో వైయస్సార్ కాంగ్రెసుకు ఎలాంటి తేడా లేదు. ఇద్దరూ ఈ విషయంలో కేంద్రంలోని మోడీ విధానాలనే అనుసరిస్తున్నారు. రాజధాని తరలింపు వంటి చర్యల వల్ల రాష్ట్రంలో అస్థిర పరిస్థితులు ఏర్పడి పారిశ్రామికాభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానంపై తక్షణం కార్మిక సంఘాల సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకున్నాకే తుది రూపం ఇవ్వాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండు చేస్తోంది.

రాష్ట్రంలో చక్కెర, డైరీ, నూనె, స్పిన్నింగ్ వంటి పరిశ్రమలు సహకార రంగంలో ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన విధానంలో సహకార రంగం, ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల గురించి, వాటికివ్వాల్సిన రాయితీల గురించి మాటమాత్రంగా కూడా ప్రస్తావించలేదు.

"త్రిప్పి చూడగలరు"

నూతన పారిశ్రామిక విధానంలో ఈ కింది అంశాలు ఉండాలని సిపిఐ(యం) కోరుతున్నది.

**(1)** ఈజ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడిదారులకు రాయితీలు ప్రకటిస్తున్నట్లుగానే కార్మికులకు ఉపాధి గ్యారంటీ, భద్రత, కనీసవేతనాల అమలు, కార్మిక చట్టాల అమలు వంటి అంశాలను చేర్చాలి. మూతపడిన పరిశ్రమలను, ప్రభుత్వరంగం, సహకారరంగంలోని పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలి. కరోనా సందర్భంగా ఉపాధి కోల్పోయిన కార్మికులకు తిరిగి పని కల్పించాలి లేదా భృతి ఇవ్వాలి.

**(2)** ఎస్సీ,ఎస్టీ, మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రకటించిన రాయితీలు అమలు జరిపించేందుకు ప్రత్యేక యంత్రాంగం ఉండాలి.

**(3)** భూములిచ్చిన రైతు కుటుంబాల్లోని యువతకు ఉపాధి కల్పించాలి. ఇప్పటికీ నష్టపరిహారం అందని రైతులకు వెంటనే 2013 చట్టం ప్రకారం చెల్లించాలి. ఈ చట్టానికి గత ప్రభుత్వం చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలి.

**(4)** గత ఐదేండ్లకు ముందు భూమలు పొంది పరిశ్రమలు పెట్టని వారి నుండి భూముల్ని వెనక్కి తీసుకోవాలి. ఇప్పటికే సేకరించిన భూముల్లో అందులోనూ వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యతనివ్వాలి.

**(5)** గత ఆరు సంవత్సరాల్లో ఎస్ఈజడ్, గ్రోత్ సెంటర్లు, కారిడార్ల పేరుతో జరిగిన అభివృద్ధి, ఉపాది కల్పనపై శ్వేతపత్రం ప్రకటించాలి.

**(6)** ప్రభుత్వ, సహకార రంగ పరిశ్రమల పునరుద్దరణకు తక్షణం చర్యలు తీసుకోవాలి. రైతుల భాగస్వామ్యంతో ఉండే యాజమాన్యాలకు ఎన్నికలు నిర్వహించాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి